# డాక్టర్ రవికాంత్

రచన
శ్రీ సరత్ చంద్ర పట్నాయక్

పెళ్ళిసందడితో ఇళ్ళంతా కళకళలాడుతోంది; పెళ్ళి కూతురు వేషంలో ఉన్న సరోజకు యెక్కడలేని ఏడుపు వచ్చింది; ''బెక్కి బెక్కి ఏడ్చింది''; ఆ మహా భవనంలో, ఒక గదిలోపల, నాలుగువేపుల చూసి ఒక్కసారి కన్నీరు తుడుచుకుంది; ఆ కన్నీటితో ఆమె యొక్క మరపురాని గాథలు ఒక్కసారి కదుగుక పోయాయి: జరిగిన సంఘటనలు కంటిముందు కనబడ సాగాయి.

ప్రఖ్యాతి గాంచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ 'విశ్వనాథంగారు' ఈజీచయిర్ లో కూచొని విశ్రాంతి తీసుకుంటున్నారు.

నాన్నా! 'కాలేజికి వేళ అయింది, నేను వెళ్ళొస్తాను,' వెళ్ళిరా తల్లి.

సరోజ, ఒకేఒక ముద్దులకూతురు. ఫోర్త్ ఇయర్, మెడిసన్ చదువుతుంది; తన జీవితంలో సరోజే కూతురు, కొడుకు కూడాను.

'విశ్వనాథంగారూ!' ఎవరో పరిచిత గొంతు లాగుందే!

ఓ! 'అనంతరావ్ గారా!' ఏంటీలా ఒచ్చారు, బహు కాల దర్శనం.

ఆ! ఏంలేదు; 'అమెరికాలో మా అబ్బాయి అనంద్' లేడా, వాడి చదువు ఈ ఏడాదితో పూర్తిఅవుతుంది; నిన్ననే ఉత్తరం వచ్చింది.

ఐతే సరే! బాగానే ఉంది; నా బాధ్యతంతా మీ చేతిలో ఇకనర్పిస్తాను. మా సరోజ చదువుకూడా ఒచ్చే ఏడాదితో పూర్తిఅవుతుంది; దాని కింకెవరు ఉన్నారు; తల్లిలేని పిల్ల. ఏదో మూడుముళ్ళు వేసేస్తే నా బాధ్యత తీరినట్టే.

'నేను వెళ్ళొస్తాను!' 'కూర్చోండి___' కాఫీ తాగకుండానే! ఇప్పుడే తాగివచ్చాను; ఫరవాలేదు.

ఒరే రాము! బాబూ! కాఫీ పట్రారా, బాబుగారికి.

కాఫీ తాగి, నమస్కారం! వెళ్ళొస్తాను విశ్వనాథం గారూ.

మంచిదండి.

బయట కారుచప్పుడు; అప్పుడే సరోజ కాలేజినుండి వచ్చింది.

అమ్మా! సరోజా, విన్నావా! అనంతరావ్ గారు ఒక శుభవార్త తీసుకొనివచ్చారు; ఆనంద్, ఫారెన్ చదువు ముగించి, ఈ ఏడాదే ఒస్తున్నాడట; అప్పుడే నా ఆఖరు కోరిక నెరవేరుతుంది.

నీకు ఆ 'మూడుముళ్ళు పడిపోతే'...

ఫో, నాన్నా! ఇప్పటినుంచి ఆసంగతి ఎందుకు? నా చదువు పూర్తిఅయి నేనొక పెద్ద డాక్టర్ని అవాలి; అప్పుడే...

అయినా, నాకేదో భయంగా ఉందమ్మా! సరోజా! ఆ పెద్ద చదువులు ఎందుకు; నువ్వు డాక్టర్ వి అవుతావు; అప్పుడు నీ మనసు ఎలా మారునో!

ఇప్పుడైనా మనకేమి లోటు; కూచోని తింటే తిరగనంత ఆస్తి; పేరుకే డాక్టర్ గాని, మదిలో నాకు ఎక్కడలేని ఆందోళనగా ఉంది.

'నా ఇష్టమే మీ ఇష్టము'; మరి మీకు భయం ఎందుకు నాన్నా!

నువ్వు 'సుఖంగా ఉండడమే నాకు కావాలి తల్లీ'.

మాటల్లో పడి, నా క్లాసుకి వేళయిపోయింది నాన్నా.

సరే! ఈ పూటకి నా ఫెయిరెట్ కారు తీసుకెళ్ళు; జాగ్రతగా వెళ్ళిరా అమ్మా!

మెడికల్ కాలేజికి కారు దూసుకుపోయింది.

అది సర్జికల్ వార్డ్; డాక్టర్ రవికాంత్ క్లాస్ టేకప్ చేస్తున్నాడు; సరోజ రిస్ట్ వాచ్ చూసుకుంది. ఫిఫ్టీన్ మినట్స్ లేట్.

'మే ఐ గెటిన్ సర్!' ఎస్ ప్లీజ్; 'ఎనోడైన్' గురించి ఒకటే లెక్చర్ ఇచ్చుకుపోతున్నాడు రవికాంత్.

'ఎనోడైన్' అనగా నేమి, యువర్ సెల్ఫ్ 'మిస్ సరోజా!'

కొంచెంసేపు ఆలోచించి, 'పెయిన్ కిల్లింగ్ డ్రగ్', అనగా పేషెంట్లకి అపరేషన్ చేసేముందు దీన్ని ఉపయోగిస్తారు; క్లోరోఫార్మ్ ని ఈ డ్రగ్ కింద వాడవచ్చును; ఎగ్జేక్ట్లీ!

సరోజ తెలివితేటలకి, క్లాస్ యువతీ యువకులే కాక, ప్రొఫెసర్ కూడా ఆశ్చర్యపడ్డాడు.

ఆమె అందం, తెలివితేటలు చాలామట్టుక ఆకర్షించాయి, ప్రొఫెసర్ రవికాంత్ ని; సరోజను చాలా మెచ్చుకున్నాడు. ఆమెకూడా, అతని పెర్సనల్ రూంలో

చాలా కొత్త విషయాలు నేర్పుతుంది; తక్కువ విషయాల్లోకూడా ఆయనమీద ఎన్నో ఆశలు పెట్టుకుంది.

రవికాంత్ పర్సనల్ ఫోన్ రింగ్ అరుతుంది.

'హలో' గుడ్ మార్నింగ్.

స్త్రీ కంఠం, 'మాట్లాడుతున్నది ఎవరు చెప్పండి'

'సరోజ'.

మీరు ఫోన్ లోకూడా నన్ను గుర్తు పట్టగలరన్న మాట!

వై నాట్!' క్లాస్ లో రోజూ విన్న కంఠమేగా! ఐనా, 'ఇది ఫోన్ లో'; సరే గానీ, ఏం 'ఇవాళ ఇలా ఫోన్ చేశావ్?' అర్జంట్ పనులేమైనా వున్నాయా? 'ఇంట్లో ఏం తోచలేదు!'

ఐతే నన్ను రమ్మంటావా! ఒహ్ నో! నేనే ఈవినింగ్ మీ దగ్గరికి ఒస్తాను; ఓకే!

నాన్నా! నేనలా 'మా ఫ్రెండ్ ఇంటికి వెళ్తున్నాను' ఒచ్చేసరికి కొంచెం లేట్ అవుతుంది; అలాగే నమ్మా!

రవిగాంత్ పోర్టికోలో నిలబడి, సరోజ రాకకు ఎదురుచూస్తున్నాడు. దూరంగుండా ఒస్తున్న కారు సరిగ్గా ఆయనదగ్గిర బ్రేక్ చేసింది.

ప్లీజ్ గెట్ ఇన్, రవికాంత్ గారు, అలా బీచ్ వేపు వెళ్దాం! సరోజ దగ్గరగా ఫ్రంట్ సీట్లో కూర్చున్నాడు;

బీచ్ రోడ్డుమీదుగా, సాయంత్రపు చల్లగాలిలో స్పీడ్ గా దూసుకుపోతున్నది కారు; గాలికి ఆమెపైట రవికాంత్ మొఖంమీద కొడ్తోంది; కొద్దిక్షణాల్లో బీచ్ చేరుకున్నారు; కారు పార్కు చేసి ఇద్దరూ బయట కొచ్చారు.

అక్కడ వాతావరణం ప్రశాంతంగా వుంది. జనసంచారంలేని బీచ్ చిమ్మరగావుంది; గాలికి రగిలే కొబ్బరికొమ్మలు ఒకవిధమైన సంగీతాన్ని సృష్టిస్తున్నాయి; ఆకాశసముద్రం కౌగలించుకొంటున్నాయి; సముద్రపు కెరటాలవలె సరోజ మనసు పరిపరి విధాలుగా సాగిపోతున్నాయి; ఈ ప్రకృతి సౌందర్యంలో లీనమైన ఆమె దగ్గరగా కూర్చొని రవికాంత్ ముంగురులు నిమురుతున్నాడు; తెల్లటి శరీరంపై ఆమె ఎఱ్ఱని చీర కట్టిఉంది; టెరిలిన్ కటింగ్ బ్లౌస్ లోనుంచి ఆమె ఎత్తయిన వక్షస్థలం అతనిని ఆహ్వానిస్తున్నాయి.

సరూ! ఏం కావాలి? ఈ ఏకాంతస్థలంలో నాకింకేం కావాలి; ఆమె మొఖం తన ఒడిలో దాచుకుంది. అతను ఆమెను దగ్గరగా తీసుకొన్నాడు; ఆమె మరింత రవికాంత్ ని పెనవేసుకుపోయింది.

ఏడుగంటలయింది; ఇక పోదాం సరూ! ఇద్దరూలేచి బయల్దేరారు; రవికాంత్ ని ఇంటిదగ్గర డ్రాప్ చేసి ఆమె ఎనిమిదింటికల్లా ఇల్లు చేరుకొంది.

ఇలా రోజులు గడుస్తున్నాయి; రోజూ కాలేజిలో రవికాంత్ ని కలుసుంటుంది సరోజ; అతని సాన్నిధ్యం కోసం తపించిపోతోంది; ఎలాగైనా అతను ఆమెకు కావాలి.

ఆరోజు సరోజ పుట్టినరోజు; ఫ్రెండ్స్ అందరి పిలిచింది; రవికాండ్ నికూడా ఆహ్వానించింది; అంతా ఒచ్చారు; ఒక్క రవికాంత్ కోసము వెయిట్ చేస్తుంది సరోజ; సాయంత్రం ఏడుగంటలయింది; బయట కారు హార్న్ వినబడ్డది; ఆమె గబగబా వెళ్ళి అతన్ని తోడ్చుకొచ్చింది.

తండ్రితో పరిచయం చేస్తూ, 'ఈయన మా లెక్చరర్ రవికాంత్'; గ్లాడ్ టు సీ యు; లైట్లతో నానా రకాలుగా చిత్రించబడ్డది ఆ హాలు; 'హాపీ బర్త్ డే టు సరోజా!' పార్టీ ముగిసిన తరువాత ఎక్కడవాళ్ళు అక్కడికి వెళ్ళిపోయారు.

*Symbol of:...*

B.K.C
TRADE MARK

QUALITY BANIANS

Phone: 727 : Tel:-Beatall.

BATCHULAL KNITTING Co.,

P. B. No: 351.

**TIRUPUR-4.**

'మీరుమాత్రం యీపూట భోంచేసి వెళ్ళాలి?' రవికాంత్! ఈరోజు నాకు యెంతో సంతోషమైన దినం; తెల్లటిచీరతో ఆమె తళతళ మెరిసిపోతున్నది; పెదవులపై లిప్‌స్టిక్; మెడలో డైమండ్ నెక్లేస్; ఆమె ఎత్తైన వక్షోజాలమధ్య వ్రేలాడుతుంది; నల్లటి జడలో తెల్లని మల్లియలు తొంగిచూస్తున్నాయి.

ఆమె ఆయన చేయి పట్టుకొని మేడమీదకు నడవసాగింది; అతను కుర్చీలో కూర్చోబోయాడు.

రండి! 'ఇక్కడ చల్లగాలి వీస్తుంది.'

అక్కడ వరండాలో ఇద్దరు దగ్గరగా కూర్చున్నారు; ఆమె ఎన్నాళ్ల తరువాత రవికాంత్‌ని దగ్గరగా పొంది, ఉద్రేకాన్ని ఆపుకోలేక అతన్ని ఒక్కసారి కౌగలించుకున్నది.

అతను ఆమె నుదుటిమీద ముద్దుపెట్టుకున్నాడు; ఎనలేని ఆనందాన్ని అనుభవించింది ఆమె; గడియారపు గంటలు వినగానే ఇరువురు విడిపోయారు.

'ఇక భోజనానికి...' ఊ!

భోజనము ముగించి, అతను మెట్లుదిగి పోర్టికోలోకి వచ్చాడు; సరోజ అతన్ని అనుసరించింది.

కారు స్టార్ట్‌చేసి, గుడ్‌నైట్! విష్ యు హేప్పీ డ్రీమ్స్! ఆమె ఒంటరిగా తన గదిలోకి వెళ్ళిపోయింది.

ఆ మరుసటిరోజు, అమ్మా సరూ! రేపే ఆనంద్ ఒచ్చేస్తున్నాడట! ఇందాక వాళ్ళనాన్న ఫోన్ చేశారు.

'ఐతే!' అయిష్టంగా.

ఏంటమ్మా నువ్వు అనేది! ఓసు! చదువు పూర్తి అయింది; ఒచ్చేస్తున్నారు; దానికేం? పిచ్చితల్లి! మర్నాడే ఆనంద్ అమెరికానుండి వచ్చేశాడు.

రోజులు దొర్లిపోతున్నాయి; సరోజ పరీక్షలు దగ్గరకొచ్చాయి; బాగానే ఆన్సర్ చేసింది సరోజ; రవికాంత్ ఆమెను ఫస్టుక్లాసు వస్తుందని ఎక్స్‌పెక్టుచేశాడు; అలాగే అయింది.

నాన్నా. నేను ఫస్టుక్లాసులో పాసయాను; సంతోషం తల్లీ!

ఇక 'ఆనంద్‌తో మూడుముళ్ళు పడిపోతే...'

నేను ఆనంద్‌ని, చేసుకోదల్చలేదు నాన్నా! రవికాంత్‌ని ప్రేమించాను.

ముందుగా మాటయిచ్చిన నేను యెలా తప్పుతాను తల్లీ! సరోజ కళ్ళంట నీళ్ళు నిండాయి. వెక్కి వెక్కి ఏడ్వసాగింది. ఇకనుంచి ఆ రవికాంత్ దగ్గరకు గాని ఎక్కడికి వెళ్లడానికి వీల్లేదు.

హలో! విశ్వనాథం స్పీకింగ్. అనంతరావ్‌గారున్నారా?

ఆ! నేను ఆనంద్ స్పీకింగ్. నాన్నగారు లేరా! బాబూ! ఉన్నారు పిలుస్తాను. విశ్వనాథంగారూ ఏంటి ఇలా...మా సరోజ ఫస్టుక్లాసులో పాసైంది. ఇప్పటికే చాలా లేట్ అయింది, పెళ్ళిముహూర్తం యెప్పుడు తొందరగా చూసిపెట్టిద్దాం. మీ ఇష్టమే.

సుముహూర్తాన, సరోజ వివాహం స్థిరం అయింది. ఆమెకు యేమి చెయ్యాలో తోచలేదు. ప్రేమించిన రవికాంత్‌ని ఎట్లా పోగొట్టుకోగలదు.

ఆరోజు సరోజ వివాహ దినం. పెళ్ళికూతురు ముస్తాబుకై ఆమెను అలంకరిస్తున్నారు. ఆమె మనసు ఆందోళనతో విఙ్ఞపీగుతుంది. కళ్ళలో కన్నీరు ప్రవహిస్తుంది.

చటుక్కున లేచి ఆమె రవికాంత్‌కు ఫోన్ చేసింది. 'రవికాంత్!' మీరు త్వరగా రావాలి! నాకు ఇప్పుడే ఆనంద్‌తో సహా వివాహం జరగబోతున్నది.

'ఐ ఏమ్ సారి' సరోజా! ఈ విషయం ముందే తెలియజేస్తే—ఇవాళే, నా భార్య పిల్లలు పుట్టింటినుంచి హాజరయారు. అంచేత నేను రాలేను 'ఎక్స్‌క్యూజ్ మీ'.

ఆరె! మీకు వివాహం—పిల్లలుకూడా? మోసం! ఇన్నాళ్ళు నాకు చెప్పలేదే. నువ్వు అడగాలే, నేను చెప్పాలే; అందులో నా భార్యపిల్లలు పుట్టింట్లో ఉండేవారు.

దీర్ఘనిట్టూర్పు విడిచి, ఫోన్ స్టాండ్‌పై పెట్టింది సరోజ.

---

'కథాంజలి'లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు ఏమాత్రమూ మేము బాధ్యులు కాదు. —సంపాదకుడు

---